

8న విద్యా సంస్థలు బంద్

ప్రజాశక్తి-నెల్లూరు : విశాఖ ఉక్కు పరిరక్షణ, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు మాట్లాడుతూ అనేక పోరాటాలు 32 మంది విద్యార్థి యువకుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను మోడీ ప్రభుత్వం ప్రయివేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విభజన హామీల్లో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఈ నెల 8న వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపు నిచ్చామన్నారు. జయప్రదం చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీ హర్ష జిల్లా కమిటీ సభ్యులు నరేంద్ర ,సుకుమార్, సంతోష్ ,ఉదయ్, అజయ్, చరణ్ ,మనోజ్, ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రౌడీ రాజ్యం సహించం..

◆వైసిపి ప్రభుత్వానికి సిపిఎం నేత మధు హెచ్చరిక

◆జిల్లాలో ముగిసిన ప్రజారక్షణ భేరి జాతా

◆ఆరు చోట్ల బహిరంగ సభలు

రౌడీ రాజ్యాన్ని సిపిఎం సహించదని ఆ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు హెచ్చరించారు. రెండ్రోజులు జిల్లాలో సాగిన జాతా సోమవారం కందుకూరు మండలంలో ముగిసింది.సర్వేపల్లి. ముత్తుకూరు, నెల్లూరు, కోవూరు, కావలి, కందుకూరు పట్టణాల్లో ఆరు చోట్ల బహిరంగ సభ నిర్వహించారు. కార్మికులు, కర్షకులు, స్కీం వర్కర్లు, ప్రజలు తమ సమస్యలను నేతల దృష్టికి తీసుకెళ్లారు. ఈ జాతాను విజయవంతం చేసిన జిల్లా ప్రజలకు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాశక్తి-నెల్లూరు : బిజెపి అనుసరిస్తున్న తప్పుడు విధానాల వల్ల ప్రజలు విసిగిపోయి ఉన్నారని, వారు బాగుపడాలంటే బిజెపిని ఇంటికి పంపించి తీరాలని ప్రజలు అను కుంటున్నారని సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు పేర్కొన్నారు. రాష్ట్రంలో అసమానత లేని అభివృద్ధి కావాలని కోరుతూ సిపిఎం ప్రజారక్షణ భేరి పేరుతో అక్టోబరు 30వ తేది నుంచి బస్సు యాత్ర ప్రారంభించింది. ఈ బస్సు జాతా కర్నూల్, ఆదోని ప్రాంతాల నుంచి బయల్దేరి సోమవారం నెల్లూరు నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా విఆర్‌సి సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా రక్షణ పేరుతో సిపిఎం బస్సు యాత్ర ప్రారంభించిన నాటి నుంచి రాష్ట్రరాజకీయాలు బలే రంజుగా తయారయ్యాయ న్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి పదేళ్ల అయిందన్నారు. ఈ కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా ధనం రూ. 3,500 కోట్లు ఖర్చు చేసి పటేల్ విగ్రహం ఏర్పాటు చేశార న్నారు. లీటరు పెట్రోల్ రూ.120లు చేశారని, రామాలయం నిర్మించారని, వందేభారత్ పేరుతో ఒక ట్రైన్ నడపడం తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. పుచ్చిపోయిన వంకాయలు కేజీ రూ.80లు, కందిపప్పు ధరలు చూస్తే ఆకాశాన్నంటుతున్నాయన్నారు. ఈ ప్రభుత్వాల పాలనలో సామాన్య మధ్యతరగతి ప్రజలు, కార్మికులు బతకలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ఇంటికి పోవాలంటే ముందుగా తెలంగాణా కె.సి.ఆర్, ఎపిలోని వైసిపి ఇంటికి వెళ్లాలని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. వైసిపి బిజెపితోబ్రహ్మముడి వేసుకుందన్నారు. ఆ ప్రభుత్వం చెప్పిన ప్రతి ఒక్కటి చేస్తున్నారన్నారు. అందులో భాగంగా కేంద్రం వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకు నల్ల చట్టాలు తీసుకొస్తే వాటికి అనుకూలంగా ఓటేసిందన్నారు. విద్యుత్తు సంస్కరణలు అమలుకు సుముఖత వ్యక్తం చేశారన్నారు. కృష్ణపట్నం పోర్టును అదానికి అప్పగించాలని చెబితే చేశారన్నారు. ఇంత జరుగు తున్నా చంద్రబాబు నాయుడు బిజెపి అడ్డగోలుగా పరిపాలన చేస్తుందని ప్రకటించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. మతోన్మాదం పోవాలి.. ప్రయి వేటీకరణ పోవాలన్నదే సిపిఎం నినాదం అన్నారు. రామా యపట్నం పోర్టు నిర్వాసితులకు నష్ట పరిహారం అందజేయ కపోతే ఆ నిర్మాణాలను సిపిఎం అడ్డుకొని తీరుతామన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లనే కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ప్రస్తుతం తెలంగాణాలో జరగనున్న ఎన్నికల్లో కెసిఆర్ ఒటమి పాలు కావడం తథ్యమని చెప్పారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ చేస్తున్న పోరాటం వెయ్యి రోజులకు చేరుకోబోతుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 8వ తేదీన విద్యాసంస్థలు బంద్ చేసి ప్రభుత్వానికి విద్యార్థులు సైతం నిరసన తెలియజేయ బోతున్నారన్నారు. కరువు ప్రాంతాలు ప్రకటించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైం దన్నారు. జిల్లాలోని ఉదయగిరి, సీతారాంపురం, లింగసముద్రం, సైదాపురం, దగదర్తి వంటి ప్రాంతాల్లో పంటలు పండక రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ బస్సు యాత్రకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి నాయకత్వం వహించారు. సిపిఎం రాష్ట్ర నాయకులు కె.ఉమామహేశ్వరరావు, ఎం. భాస్కరయ్య, రమాదేవి, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, కె.అజయ్‌కుమార్, మూలి వెంగయ్య, బత్తల కృష్ణయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నెల్లూరు విఆర్‌సి సెంటర్‌లో బహిరంగ సభనుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి మధు

నెల్లూరు విఆర్‌సి వద్ద జరిగిన సభకు హాజరైన ప్రజలు, నాయకులు

నెల్లూరులో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

మోడీ, జగన్మోహన్‌రెడ్డిని ఇంటి దారి పట్టించాలి

ప్రజాశక్తి-కోవూరు

దేశంలో మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి దేశాన్ని, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని, వీరిద్దరిని వెంటనే ఇంటిదారి పట్టించాలని సిపిఎం మాజీరాష్ట్ర కార్యదర్శి పి.మధు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం బస్సు యాత్ర నెల్లూరు నుంచి కోవూరుకి చేరుకుంది. స్థానిక బజార్ సెంటర్లో ఈ బస్సు యాత్రనుద్దేశించి పి.మధు మాట్లాడారు. దేశంలో మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి దేశాన్ని రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని తెలిపారు. దేశంలో డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగాయన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వెయ్యి రోజుల నుంచి పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తున్నారని తెలిపారు. ముత్తుకూరు పోర్టులో కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత చట్టాలు అమలు చేయడం లేదని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వామపక్షాలను రాజకీయాల్లో ప్రజలందరూ ముందుకు తీసుకు పోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు, తుళ్లూరు గోపాల్, జిల్లా కమిటీ సభ్యులు గోని దయాకర్, ఎస్‌కె మస్తాన్‌బీ, కత్తి శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, గండవరపు శేషయ్య, నాయకులు గండవరపు శ్రీనివాసులు, ఎస్‌కెబాబు, మారుబోయిన సుబ్బారావు ఉన్నారు.

కోవూరులో మాట్లాడుతున్న పి మధు

కావలి ఎంఎల్ఎ ఆగడాలు పెచ్చరిల్లాయి..

ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆగడాలు తారా స్థాయికి చేరాయని సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గత నెల 30వ తేదీన కర్నూలులో ప్రారంభమైన ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర సోమవారం మధ్యాహ్నం కావలికి చేరింది. ఈ బస్సు యాత్రకు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముసునూరు బైపాస్ వద్ద ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి బస్సు యాత్ర ముసునూరు బందావన్ కాలనీ మీదుగా టోల్‌గేట్ ఉదయగిరి రోడ్డు కూడలి వరకు కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబట్టి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉదయగిరి రోడ్డు కూడలిలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పెనుబల్లి మధు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాడులు, అవినీతి అక్రమాలు మైనింగ్ దోపిడీలు ఎక్కువయ్యాయన్నారు. కావలి ఎంఎల్ఎ మైనింగ్, ఇసుక, మట్టి దోపిడీ రకరకాల అవినీతి అక్రమాలు పెరిగాయన్నారు. ఆయన అనుచరులు ప్రశ్నించిన వారిపై ఉద్యోగులపై దాడులు చేస్తున్నారన్నారు. ఇటీవల ఆర్టీసీ డ్రైవర్ పై విచక్షణ రహితంగా దాడి చేయడం దుర్మార్గమన్నారు. కావలి ఎంఎల్ఎ ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో ఆయనకు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. ప్రజలు చైతన్య వంతులను చేసేందుకు నెల 15వ తేదీన విజయవాడలో సిపిఎం పెద్ద బహిరంగ సభ నిర్వహి స్తుందన్నారు. ఈ బహిరంగ సభకు అన్ని రంగాల ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె. ఉమామహేశ్వర రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, పి.భాస్కరయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కెరహంతుల్లా, ఎస్‌కె మస్తాన్‌బీ, స్థానిక నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, వెంకయ్య, జి.మధుసూదన్ రావు, వై.కృష్ణమోహన్‌తో పాటు ప్రజా నాట్యమండలి కళాకారులు ఉన్నారు.

కావలిలో మాట్లాడుతున్న సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి మధు

పోర్టు నిర్వాసితులకు అన్యాయం జరిగితే సహించేది లేదు..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గంలోని రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, అవసరమైతే వారికి అండగా ఉద్యమంలో పాల్గొంటామని సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.మధు హెచ్చరించారు. గత ఎనిమిది రోజుల కిందట ఆదోనిలో ప్రారంభమైన సిపిఎం ప్రజారక్షణభేరి బస్సు యాత్ర సోమవారం సాయంత్రం కందుకూరు చేరింది. కందుకూరులోని పామూరు రోడ్డులో సిపిఎం శ్రేణులు బస్సు యాత్ర బందానికి ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి ఎన్టీఆర్ సర్కిల్, గవర్నమెంట్ హాస్పిటల్, అంకమ్మ గుడి నుండి,ఓ.వి రోడ్డు మీదుగా అంబేద్కర్ బొమ్మ వరకు ర్యాలీ జరిగింది. అంబేద్కర్ బొమ్మ వద్ద సభ జరిగింది. సభకు సిపిఎం కందుకూరు పట్టణ కార్యదర్శి ఎస్.ఎ. గౌస్ అధ్యక్షత వహించారు .సభలో బస్సు యాత్ర బందం నాయకులు పి.మధు,కె. ఉమామహేశ్వరరావు, దయా రమాదేవి, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడారు. పి.మధు మాట్లాడుతూ ప్రజలను నయవంచనకు గురి చేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆంధ్రలో, తెలంగాణలో ప్రజలు తీర్పు చెప్పే సమయం వచ్చిందని పేర్కొన్నారు. రెండు రోజుల కిందట తాను హైదరాబాద్‌లో తెలంగాణ మేధావుల సభలో పాల్గొన్నానని, తొమ్మిదిన్నర ఏళ్లలో అన్ని తరగతుల ప్రజలకు బిజెపి అన్యాయం చేసిందని, అలాంటి బిజెపికి అండగా ఉన్న టిఆర్‌ఎస్‌ని ఈ నెలలో జరిగే ఎన్నికల్లో ఓడిం చాలనే నిర్ణయం ఆ మీటింగ్ లో జరిగిందన్నారు. ఆ విధంగా జరిగితే బిజెపి తన అనుయాయులను ప్రజలు మట్టి కరిపిస్తారన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సామాజిక, సాధికార యాత్ర చేస్తుండగా ఈ రాష్ట్రంలో నాలుగున్నర కాలంలో దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలను మైనార్టీలను ఏమి ఉద్ధరించారని పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ కందుకూరు నియోజ కవర్గంలో కరువు తాండవిస్తూ ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకులు దయా రమాదేవి, సిపిఎం రాష్ట్ర నాయకులు వి కష్ణయ్య, ఎం భాస్కరయ్య, ఎస్ అనిల్ కుమార్,నెల్లూరు జిల్లా ఎస్.కె మస్తాన్ బీ, కందుకూరు నియోజకవర్గ నాయకులు ముప్పరాజు కోటయ్య, గుడ్లూరు, ఉలవపాడు మండల కార్యదర్శులు జి వెంకటేశ్వర్లు, జీవీబీ కుమార్, పట్టణ నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా పాల్గొని మాట్లాడారు. సిపిఎం కందుకూరు, వలేటివారిపాలెం గుడ్లూరు, ఉలవపాడు, లింగసముద్రం మండల నాయకులు దారని రమణయ్య, ఎస్.కె మల్లిక,టి. వెంకట్రావు, యం.పద్మ,డి. యం. రాయుడు, మాదాల రమణయ్య, దువ్వూరి జాన్, పివి రామారావు, జి మాధవ మూర్తి, ఎస్ డి గౌస్ బాషా, కొట్టే వెంకయ్య, దామా కష్ణయ్య, ప్రజా సంఘాల నాయకులు ఎం సుభాను పాల్గొన్నారు.

కందుకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు పరిధిలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ సోమవారం కందుకూరు మున్సిపాలిటీలో జరిగిన గ్రీవెన్స్‌లో కమిషనర్ మనోహర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. కోటారెడ్డి క్లబ్ నుంచి ఆది ఆంధ్ర కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా ఉండటంతో ప్రయాణానికి అణువుగా లేదని తెలిపారు. త్వరితగతిన మరమ్మతులు చేయాలని కోరారు.

దళితులను మోసగించిన వైసిపి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గం పరిధిలోని దళితులందరూ టిడిపి కలిసి ప్రయాణం చేయడానికి సిద్ధంగా ఉన్నారని, దళితులను నమ్మక ద్రోహంతో వంచిచిన పార్టీ వైసిపి అని నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు.ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎపిలో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత దళి తులకు రాజ్యాంగబద్ధంగా అందాల్సిన సంక్షేమపథకాలు సక్రమంగా అందడం లేద న్నారు. 2024 సంవత్సరంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కంద కూరు నియో జకవర్గంలో టిడిపి జెండా ఎగరవేయడం కోసం నియోజ కవర్గంలోని దళితులందరినీ ఏకంచేసి కలిసికట్టుగా పనిచేసి ఇంటూరి నాగేశ్వ రరావును గెలిపిస్తామన్నారు.

ఉత్తమ నాటిక ప్రదర్శనగా 'ఓ మనిషి కావాలి'

ప్రజాశక్తి-నెల్లూరు : శ్రీకాకుళం రంగ స్థల కళాకారుల సమాఖ్య, కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాంఘీక నాటికల పోటీలల్లో శ్రీ క్రాంతి ఆర్ట్ థియటర్స్ నెల్లూరు వారి 'ఓమనిషి కావాలి' అన్న సాంఘిక నాటిక ప్రథమ ఉత్తమ ప్రదర్శన అవార్డును కైవసం చేసుకుంది. 25 కళాసంఘాల అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ నాటక ప్రదర్శన నిర్వహించారు. ఉత్తమ రచన పనసాల,ఉత్తమ జ్యూరీ నటుడు అవార్డు పోస్ట్ మ్యాన్ పార్వతీశం, పాత్రధారి బొమ్మలాట పార్వతీశం,ఉత్తమ నటిగా కమలమ్మ పాత్రధారి ఎస్. జ్యోతిరాణి, ఉత్తమ రంగాలంకరణ శ్రీధర్ మొత్తం 5 అవార్డులు ఈ నాటిక అందుకుంది. దర్శకుడు తంబు సురేష్ బాబు సంస్థ అధ్యక్షుడు చిల్లర సుబ్బారావు టీమ్ ఆర్గనేజర్,నిర్వహణ బొమ్మలాట పార్వతీశం నిర్వహించారు.

'ప్రజా రక్షణ భేరి' యాత్రకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-నెల్లూరు :సిపిఎం ఆధ్వర్యంలో ప్రజారక్షణ భేరీ పేరుతో నిర్వహిస్తున్న బస్సు యాత్రకు సిపిఎం రూరల్ కమిటీ ఘనంగా స్వాగతం పలికింది. 150 బైక్‌లతో స్కూటర్ ర్యాలీ గా విఆర్‌సి సెంటర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ ప్రాంగణం వద్దకు చేరుకున్నారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య, రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్దుల్ అజీజ్, కిన్నెర కుమార్, కొండా ప్రసాద్, రూరల్ కమిటీ సభ్యులు కట్టా సతీష్, వీర్ల శ్రీనివాసులు, దేవతాటి సంపత్ కుమార్, ఎస్డి. రఫీ అహ్మద్, ఎస్ కే .షాహినా బేగం, ఎస్కే. శంషా ద్, ఎం సుధాకర్, ఈ ఎస్ బాబు, ఎస్.కె ఖలీల్, పంట దయాకర్ రెడ్డి, రూరల్ అధ్యక్షురాలు ఎస్. వరలక్ష్మి, డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షులు వంకదారి శ్రీనివాసులు ,ఎస్ఎఫ్ఐ రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు సుకుమార్, సంతోష్ ఉన్నారు.

స్వాగతం పలుకుతున్న నాయకులు

బిజెపిని గద్దె దించాలి

- ప్రయివేటీకరణ, మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలి

-సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి మధు

మీడియాతో మాట్లాడుతున్న పి మధు

ప్రజాశక్తి-నెల్లూరు :మతోన్మాద, ప్రయివేటీకరణ విధానాలను అవలంభిస్తున్న కేంద్రంలోని అధికార బిజెపిని గద్దె దించాలని సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి మధు పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశ భద్రతకు, ప్రజల ఐక్యతకు ప్రమాదం పొంచి ఉందన్నారు. దేశ సంపదను అదాని, అంబానీలు కొల్లగొట్టేందుకు బిజెపి అవకాశం కల్పిస్తూ పేదలపై మరిన్ని భారాలు మోపుతుందన్నారు. కర్నూలు జిల్లా ఆదోనిలో ప్రారంభమైన సిపిఎం ప్రజారక్షణ భేరీ బస్సు యాత్ర సోమవారం నెల్లూరు చేరింది. ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు వచ్చిన పి మధు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజారక్షణ భేరి పేరుతో సిపిఎం బస్సుయాత్రలను తలపెట్టిం దన్నారు. ప్రజా వ్యతిరేక పరిపాలన అందిస్తున్న ప్రభుత్వాలకు స్వస్తి పలకాలని సిపిఎం ప్రజలకు పిలుపునిస్తుందన్నారు. దేశంలో బిజెపి ప్రజావ్యతిరేక పాలన సాగిస్తుందనా్రను. మతోన్మాద విధానాలను అవలంభిస్తుందన్నారు. వీటిని ఆంధ్రప్రదేశ్‌లో అధికార ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీల ప్రత్యక్షంగా, పరోక్షంగా బలపరుస్తున్నారన్నారు. సిపిఎం రాష్ట్రంలో బస్సుయాత్రను ప్రారంభించే సమయానికి దేశంలో, తెలుగు రాష్ట్రాల్లో కొన్ని పరిణామాలు సంభవిం చాయన్నారు. దొంగ ఓట్లతో గెలిచి అధికారాన్ని చేజిక్కించుకోవాలని ఓ పార్టీ, మతనోన్మాదాన్ని రెచ్చగొట్టి గెలవాలని మరొక పార్టీ, మ్యాచ్ ఫిక్సింగ్‌తో గెలిచి తీరాలని మరో పార్టీ అర్రులు చాస్తున్నాయన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డిని, తెలంగాణలో కెసిఆర్‌ను కాపాడాలని బిజెపి కుట్రలు చేస్తుందన్నారు. అందులో భాగంగా తెలం గాణాలో బిజెపి నుంచి బండి సంజయ్‌ను తప్పించి కిషన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారన్నారు. ఎపిలో బిజెపి బాధ్యతలను పురందేశ్వరికి అప్పగిం చారన్నారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి రాకపోతే బిజెపి ఆటలు సాగవని భావించి తెలం గాణాలో, ఎ.పిలో రెండు రాష్ట్రాలలో పరోక్షంగా బిజెపి కొత్త ఎత్తుగడలు వేస్తుందన్నారు. ఎపిలో నాలుగు సంవత్సరాల నుంచి బిజెపి బలపడేందుకు విశ్వప్రయత్నాలు చేసిందన్నారు. జనసేనతో జతకట్టి యాత్రలు చేసిందన్నారు. ఎన్నిక కుయుక్తులు చేసినా ఎపిలో బిజెపికి స్థానం లేదన్నారు. ఎన్నికల తరుణంలో అయినా దానిని సాధించుకుందామన్న తపనతో బిజెపి బాధ్యతలను పురందేశ్వరికి కట్టబెట్టి చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయించారన్నారు. చంద్రబాబునాయుడుని అరెస్టు చేయించడం ద్వారా టిడిపి శ్రేణులు పురందేశ్వరి వైపు చేరుతారని, ఆ రకంగా బిజెపిని బలోపేతం చేయవచ్చు అన్న పెద్ద కుట్రపన్నిం దన్నారు.మరొక పక్క అధికారంలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర సంపదనంతా అదానికి కట్టబెట్టేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు సిపిఎం బస్సు యాత్రలు చేస్తుందన్నారు. ఈనెల 15న విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

'న్యూస్ క్లిక్'పై బనాయించిన

అక్రమ కేసులు ఎత్తివేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :వెబ్ ఛానల్ న్యూస్ క్లిక్‌పై అక్రమంగా బనాయించిన కేసులు ఎత్తివేయాలని, ఎఫ్ఎఫ్ఐఆర్‌లో సంయుక్త కిసాన్‌మోర్చా నాయకుల పేర్లు చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం నగరంలోని విఆర్‌సి సెంటర్‌లో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు నిరసన తెలిపారు. ఎఫ్ఐఆర్ నకలు కాగితాలను దగ్ధం చేసిన నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశంచి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 'న్యూస్ క్లిక్ వెబ్ ఛానల్‌పై అక్రమ కేసులు బనాయించడం సరికాదన్నారు. ఆ వెబ్ ఛానల్ వ్యవస్థాపకులపై ప్రభుత్వం ఉపా చట్టాన్ని ప్రయోగించడం దారుణమన్నారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై ఇటువంటి చట్టాన్ని ప్రయోగించాల్సి ఉండగా, మీడియా సంస్థపై ఇటువంటి చట్టాన్ని వినియోగించడం కేంద్ర ప్రభుత్వ కక్షసాధింపు చర్యల్లో భాగమేనన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 3 వ్యవసాయ నల్ల చట్టాలను అమలు చేయాలని ప్రయత్నిస్తున్న సమయంలో ఆ చట్టాలు అమలు కావడం వల్ల వ్యవసాయం చేసే రైతాంగం ఎటువంటి కష్టనష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందో, ఆర్థిక ఇబ్బందులను భరించాల్సి ఉంటుందో తెలియజేసి ఆ చట్టాలను అమలు కాన్వికుండా రైతులు పోరాటాలు చేశారనా్రను. ఇతర మీడియా కేంద్ర ప్రభుత్వానికి దాసోహం అనగా, న్యూస్ క్లిక్ మీడియా సంస్థ రైతాంగ పోరాటానికి అండగా నిలిచిందన్నారు. అందువల్లనే కేంద్ర ప్రభుత్వం ఆ సంస్థపై కక్షకట్టి ఉపా చట్టాన్ని ప్రయోగించి దాని నిర్వాహకులను అక్రమంగా జైళ్లలో పెడుతుందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త సమితి కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నాయన్నారు. సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి వి. రామరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, జిల్లా రైతు సంఘం నాయకులు ఎం.వెంగయ్య, పి.శ్రీరాములు, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడారు. రైతు సంఘం నాయకులు ఎస్‌కె షాన్‌వాజ్,జి.రమణయ్య, కిసాన్ రైతు జిల్లా అధ్యక్షులు వై.శ్రీనివాసులరెడ్డి, ఎ.వి.ఆర్ నాయుడు, ఐఎన్‌టియుసి నాయకులు ఐ. చంద్రశేఖర్‌రెడ్డి, రైతు కూలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న దృశ్యం

'స్పందన' అర్జీలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు :జగనన్నకు చెబుదాం (స్పందన)అర్జీలపై ప్రత్యేక దష్టి సారించి నాణ్యతతో కూడిన పరిష్కారం చూపించాలని కలెక్టర్ ఎం హరి నారాయణ అధికారులకు ఆదేశించారు. సోమవారం తిక్కన ప్రాంగణంలో స్పందన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఎం. హరి నారాయణన్ ,జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, జడ్పీ సీఈవో చిరంజీవి, పిడి డిఆర్డిఏ సాంబశివారెడ్డి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు సుధాకర్ రాజు, ఇరిగేషన్ ఎస్ఈ కష్ణమోహన్, జిల్లా సర్వే అధికారి హనుమాన్ ప్రసాద్ , మెప్మా పిడి రవీంద్ర, హౌసింగ్ పీడీ నాగరాజు, డిఇఓ గంగాభవాని, ఐసిడిఎస్ పిడి హేన సుజన్, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ బాలాంజనేయులు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో.: ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన పోలీసు 'స్పందన' కార్యక్రమంలో బాధితుల నుంచి 98 వినతులు స్వీకరించామని ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తక్కువ ధరకే బంగారం, రెట్టింపు నగదు, ప్రభుత్వ,ప్రవేట్ సంస్థలలో ఉద్యోగాలను ఎరగా చూపి లక్షలు వసూలు చేస్తూ నమ్మించి మోసం చేసే వారిపట్ల యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచనలు చేశారు.

'జగనన్న సురక్ష'పై సూచనలు

ప్రజాశక్తి-నెల్లూరు : జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలలో గుర్తించిన రోగులకు పూర్తి స్థాయిలో చేయూత చేయూతనివ్వాలని, వారికి నయం అయ్యేవరకు చేయి పట్టి నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కలెక్టర్‌కు సూచించారు.సోమవారం ఆయన తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయం నుండి కలెక్టర్‌తో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం జగనన్న సురక్ష కార్యక్రమం అమలుకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టరు ఖాదర్‌వలీ పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వం చేపడుతున్న ప్రాధాన్యత కార్యక్రమాల పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతి వారం సమీక్షిస్తూ నిర్దేశించి లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతంఉదని, సంబంధిత శాఖల అధికారులు ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దష్టి సారించి పురోగతి చూపాలని కలెక్టర్ యం. హరి నారాయణన్, జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ హాల్లో జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ తో కలసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.జెడ్‌పి సిఇఒ చిరంజీవి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్ రాజు, పశు సంవర్ధక శాఖ జెడి మహేశ్వరుడు, జిల్లా విద్యాశాఖాధికారి గంగా భవాని, డిఆర్డీఏ డ్వామా, ఐసీడీఎస్, హౌసింగ్ పిడీలు సాంబశివారెడ్డి, వెంకట్రావు ఉన్నారు.

టిడిపి 'చలో కలెక్టరేట్'

నెల్లూరు : డెల్టా ప్రాంతం రైతుల హక్కులకోసం కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం అనంతరం 'స్పందన' కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ రైతులతో కలిసి కలక్టర్ నీటిని వెంటనే విడుదల చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. కోవూరు నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బంద్ విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విద్యార్థి యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో 8వ తేదీన జరిగే బంద్‌ను విజయవంతం చేయాలని కన్వీనర్ భాషా, కో కన్వీనర్ చక్రి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ చర్యలు విరమించుకోవాలని, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోరుతూ నవంబర్ 8న విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలన్నారు.

పాఠశాలలో ఎంఇఒ తనిఖీలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పెగళ్లపాడు ఎస్‌సి ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఎంఇఒ-2 ధనలక్ష్మి వార్షిక తనిఖీ నిర్వహించారు. అనంతరం పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సామర్థ్యాలు, ఉపాధ్యాయుల బోధనా పద్ధతులు, నాడు-నేడు, మధ్యాహ్న భోజనం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పి రాజేంద్ర కుమార్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సహోపాధ్యాయులు సంపూర్ణమ్మ, సిఆర్‌పి శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైసిపి బస్సుయాత్ర విఫలం

ప్రజాశక్తి-ఉదయగిరి : వైసిపి ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సామాజిక సాధికారిక బస్సుయాత్ర రాష్ట్రంలో పూర్తిగా విఫలమైందని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ ధ్వజమెత్తారు. సోమవారం ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకు సాగిన బస్సు యాత్రకు జనం కరువయ్యారన్నారు. మంత్రులు ఎంఎల్‌ఎలు సభలకు హాజరైన ఒక్క సభలో కూడా ప్రజలు లేక వెలవెలబోయాయని, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారన్నారు. 2019లో ఒక్క అవకాశం అని జగన్మోహన్ రెడ్డి మాటలు నమ్మి మోసపోయామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. బిసి ఎస్‌సి ఎస్‌టి మైనార్టీలకు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.

రైతులపై కేసులను తొలగించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను తొలగించాలని రైతుసంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఎఫ్‌ఐఆర్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిసాన్ మోర్చా పిలుపుమేరకు విశాఖ ఉక్కు సాధన కోసం జరుగుతున్న పోరాటం సోమవారానికి వెయ్యిరోజులకు చేరిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మీపతి, ఎపి రైతుసంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణమోహన్, కృష్ణ ప్రసాద్, వివిధ గ్రామాల రైతులు రామకృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, సుబ్బరాయుడు, పద్మయ్య, తదితర రైతు నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కావలి : పాతఊరుకు చెందిన వేమూరి గుణసుందర అకాల మరణం చెందినందున, వీరు ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున వారి కుమారుడు వేమూరు వెంకట సురేష్ శర్మ అపర కర్మల నిమిత్తం సహాయం చేయమని సంఘాన్ని కోరినందున సోమవారం కావలి బ్రాహ్మణ మహా సంఘం తరుపున దాతలు ఇచ్చిన విరాళాలతో వారికి రూ.13వేలు సాయంగా అందించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పి.వి.ఎస్.ప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్ నందనవనం మధుసూదన రావు, పురోహితులు మల్లయ్య శర్మ పాల్గొన్నారు.

గ్యాస్ స్టౌవ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని కొత్త వంగల్లు చీకిరేణి గుంటకు చెందిన 30 గిరిజన కుటుంబాలకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ కనెక్షన్ తో సహా సిలిండర్ స్టౌవ్, పైప్ ఉచితంగా పంపిణీ చేశారు. వీటిని స్థానిక వైసిపి నేత చక్కా మనోహర్ బాబు సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ పథకంపై అవగాహన లేకపోవడం వల్ల గిరిజనులు ఇంతవరకు ఉపయోగించుకోలేకపోయారన్నారు.

జనసేనలో మహిళలు చేరిక

ప్రజాశక్తి-కావలి : కావలి మున్సిపాలిటీలోని 29వ వార్డులో మున్సిపల్ ఫ్లాట్స్, ఆశా నికేతన్ కాలనీలో పలువురు మహిళలు జనసేన పార్టీలో చేరారు. ఈ మేరకు సోమవారం వార్డ్ ప్రెసిడెంట్ సిద్దవరపు ప్రకాష్ (జానీ) అధ్యక్షతన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ ముఖ్య అతిథులుగా జనసేన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముందుగా మహిళలు ఇన్‌చార్జి, అళహరి సుధాకర్‌కి హారతి తో స్వాగతం పలికారు. కార్యక్రమంలో అళహరి సుధాకర్ పలువురు వీర మహిళలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ 29వ వార్డులో రోడ్ల దుస్థితి అధ్వానంగా ఉందన్నారు. ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ లేదని, పార్కుల పరిస్థితి అధ్వానంగా ఉందని స్థానికులు, టీచర్స్ చెప్పుకొని బాధపడుతున్నారని తెలిపారు. వార్డ్ ప్రెసిడెంట్, జనసేన నాయకులు పొట్లా సాయి, ఆలా శ్రీనాథ్, రుషికేష్, కె.ఎస్.ఎస్ అధ్యక్షుడు సాదు శ్రీధర్, బాబూ రావు, వేంకట సుబ్బయ్య, వీరమహిళ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు మస్తాన్, నాగార్జున, కృష్ణయ్య ప్రవీణ్, రాజా, జిలాని, రమణయ్య, శమ్మి పాల్గొన్నారు.

పాలస్తీనాపై దాడిని ఆపాలి : ఉమెన్స్‌ఫోర్స్

ప్రజాశక్తి-కావలి : పాలస్తీనాపై అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ చేస్తున్న నరమేధాన్ని ఆపేయాలని, భారత ప్రభుత్వం తటస్థ వైఖరిని విడనాడాలని, యుద్ధం లేని ప్రపంచం కోసం శాంతియాత్రలు జరగాలని కావలి ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు సి.శారద, సూర్యకాంత, ఫాతిమా, నాగమణి, యశోద, సుజాతలు ప్రకటనలో కోరారు. దాదాపు మూడు నెలలుగా చమురు దాహంతో ముస్లిం రాజ్యమైన పాలస్తీనా దేశం, పాలస్తీనాపై అమెరికా సామ్రాజ్యవాద సార్వభౌమత్వ మద్దతుతో ఇజ్రాయిల్, అత్యంత భయానకమైన దాడులకు పాల్పడుతూ ప్రపంచ శాంతికి తీరని ద్రోహం చేస్తుందన్నారు. ప్రపంచ పోరాటకారులు అంతా ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని ఖండిస్తున్నా దాడులు ఆగకపోగా మరిన్ని దాడులు జరుగుతూ పసిపిల్లలు, వృద్ధులు, అనాథ శవాలు పెరిగి పోతున్నా ఇజ్రాయిల్ ప్రపంచ శాంతికి విఘాతమన్నారు.

వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి : వికలాంగుల వృద్ధాశ్రమంలో జనసేన నాయకుడు సూరిపోగు రాజేష్ అమ్మ జన్మదిన సందర్భంగా సోమవారం కావలి ఇన్‌చార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో వృద్ధులు, డి ఛేంజ్ ఆఫ్ లైఫ్ విమెన్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ పెద్ద మస్తాన్, వారి ఫ్యామిలీ, జనసేన నాయకులు, కె.ఎస్.ఎస్.నాయకుల పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. తదనంతరం వృద్ధులకు కేక్, పండ్లు, స్వీట్స్, భోజనాలు వారికి అందించారు. టౌన్ అధ్యక్షుడు పొట్లా సాయి విశాల్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్, జనసేన నాయకులు కె అగ్రికెటర్ సుధీర్, టౌన్ ఉపాధ్యక్షుడు నాగార్జున, ప్రవీణ్, కె.ఎస్.ఎస్ అధ్యక్షులు సాదు శ్రీధర్, ఉపాధ్యక్షుడు గుంటుపల్లి కృష్ణయ్య పాల్గొన్నారు.

61వ సారి మధుబాబు నాయుడు రక్తదానం

ప్రజాశక్తి-కావలి : సోమశిల ప్రాజెక్ట్ మాజీ కంట్రోలింగ్ కమిటీ సభ్యులు మధుబాబు నాయుడు సోమవారం రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో 61వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మధుబాబు నాయుడు మాట్లాడుతూ తాను విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడు మొదటిసారి రక్తదానం చేసానని, అప్పటినుండి తరచుగా రక్తదానం చేస్తున్నానన్నారు. కావలిలో రెడ్‌క్రాస్ రక్తకేంద్రం ప్రారంభించినప్పటి నుండి ప్రతీ మూడు నెలలకు ఒకసారి రక్తం ఇస్తున్నట్లు తెలిపారు. మధుబాబుకు రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవి కుమార్, చైర్మన్ డి.రవిప్రకాష్, కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు అభినందనలు తెలిపారు.

కావలి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం

సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పెనుబల్లి మధు

ప్రజాశక్తి-కావలి రూరల్

గత పదేళ్లలో కావలి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పెనుబల్లి మధు పేర్కొన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలిలో ఎంఎల్‌ఎ అరాచకాలు, దోపిడీ, దౌర్జన్యాలు, ఎక్కువయ్యాయని వాటిని ఇక్కడ ఉన్న అధికారులు, పోలీసు యంత్రాంగం బలపరుస్తుందన్నారు. ఈ మధ్య కాలంలో కావలిలో ఆర్‌టిసి డ్రైవర్‌ను కొట్టడం చూస్తే కావలిలో అధికార పార్టీ అహంభావం ఏ రకంగా ఉందో పూర్తిగా స్పష్టంగా అర్థమవుతుందన్నారు. అంతకుముందు దగదర్తి పెట్రోల్ బంకులో దళిత యువకుడిపై వైసిపి నాయకులు చేసిన దాడి, ముసునూరు సంఘటన, ఇంకా మరికొన్నింటిపై ఇదివరకే మంత్రికి ఫిర్యాదు చేసిన ఇక్కడి ఎంఎల్‌ఎకు లెక్కాపక్కా లేకుండా ఉందని ప్రజలు తెలియజేసినట్లు తెలిపారు. నెల్లూరు నుండి కావలికి వస్తున్న క్రమంలో ముసునూరు దగ్గర నుండి కావలి వచ్చేవరకు రోడ్డు మొత్తం పూర్తిగా పెద్దపెద్ద గోతులు పడి ఉందని ఇంకా కావలి పట్టణంలో తుమ్మలపెంట రోడ్డు, పెద్ద పవని బ్రిడ్జి, ఇంకా అనేక ప్రాంతాల రోడ్లు అధ్వానంగా తయారై ఉన్నాయన్నారు.

ఈ ఎంఎల్‌ఎ 10 సంవత్సరాలలో కావలి పట్టణంలో చేసిన అభివృద్ధి ఏమీలేదని తెలిపారు. రాష్ట్రంలో ఒక కొత్త పరిణామం ఏమిటంటే చంద్రబాబు నాయుడు అరెస్టు దేశంలో చాలామందిని అరెస్టు చేస్తున్నారన్నారు. ఢిల్లీలో ఎక్సైజ్ శాఖ మంత్రిని అరెస్టు చేసి ఇప్పటికి 8నెలలు అయిందని ఇప్పుడు ఆమ్‌ఆద్మీపార్టీ ముఖ్యమంత్రికి నోటీసులు ఇచ్చారని, ఎక్కడపడితే అక్కడ అరెస్టులు చేసి బెదిరించి ప్రభుత్వాలను లొంగదీసుకోవాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. తెలంగాణలో ప్రజలు బిఆర్‌ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌ను బలపరచాలని ఆలోచనలో ప్రజలు ఉన్నారని తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన విభజన హామీలు ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే, కడప ఉక్కు, ఇంకా మరికొన్ని విభజన హామీలను రాష్ట్ర ప్రభుత్వం సాధించకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని, అయినా ప్రభుత్వం మద్యపాన నిషేధం అమలు చేయలేదన్నారు. చంద్రబాబు అరెస్టు బిజెపి మద్దతుతోనే జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కృష్ణపట్నం పోర్టు, విశాఖ ఉక్కు, అడవులు, ఓడరేవులు, ఇంకా దేశ సంపదను అదాని లాంటి వారికి కట్టబెడుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం అన్నివిధాలుగా పార్లమెంట్లో మద్దతు తెలుపుతుందన్నారు. నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. బిజెపిని బలపరుస్తున్న జగన్ ప్రభుత్వానికి కూడా అదే గతి పరిస్థితి వస్తుందని, ఇప్పటికైనా పార్టీలు బిజెపి నుండి బయటకు రావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమామహేశ్వరరావు, పి భాస్కరయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిఐటియు రాష్ట్ర నాయకులు రమాదేవి, స్థానిక నాయకులు పసుపులేటి పెంచలయ్య, తాళ్లూరి మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

2013 ఆర్ఒఆర్ చట్టం ప్రకారం ఏడు రెట్లు భూమి విలువకు మార్కెట్ వ్యాల్యూకు నష్టపరిహారం ఇచ్చే విధంగా జిఒ విడుదల చేసిందని, ఆ ప్రకారంగా రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, ఎపి రైతుసంఘం, కౌలు రైతు సంఘం నాయకులు అన్నారు. సోమవారం రైతు సంఘం నాయకులు ఆత్మకూరు ఆర్‌డిఒ కె మధులతను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం రైతు సంఘం నాయకులు లక్కు కృష్ణప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని వాసిలి, నరసాపురం, వెంకట్రావుపల్లి, ఈ గ్రామాల్లో నేషనల్ హైవే 67 నిర్మించే సమయంలో రైతులకు సంబంధం లేకుండానే రైతుల పొలాలను ఆక్రమించి రోడ్లు నిర్మాణం చేశారని తెలిపారు. ఈ విషయాన్ని గుర్తించిన రైతులు నేషనల్ హైవే అధికారులను నిలదీసినప్పుడు తరువాత నష్టపరిహారం ఇస్తామని చెప్పి ఆ ప్రక్రియ నిలిపివేశారన్నారు. ఆ తరువాత కలెక్టర్‌ను, డిఆర్‌ఒను ఎపి రైతు సంఘం తరపున రైతులు కలిసినప్పుడు 67 నిర్మాణంలో ఏవైతే రైతుల పోగొట్టుకున్నారో దాన్ని సర్వే జరిపి ఎవరెవరి పొలం ఎంత ఉందో, ఎంతెంత పోయిందో సర్వే చేసి నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. ఇచ్చి ఆరు నెలల గడిచినప్పటికీ కూడా నష్టపరిహారం ఇచ్చేందుకు ఏ ప్రక్రియ ప్రారంభం కాలేదని, కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినా కూడా ఇప్పటికీ ప్రత్యేక గ్రీవెన్స్ డేలో ఇచ్చిన అర్జీకి కూడా ఇంతవరకు సమాధానం ఇవ్వలేదన్నారు. రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సరైన పద్ధతి కాదని, నివేదికలు తెప్పించుకొని నష్టపరిహారం ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎపి రైతుసంఘం అధ్యక్ష కార్యదర్శులు కృష్ణమోహన్, లక్కు కృష్ణప్రసాద్, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, రైతులు చేవూరు రామకృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, సుబ్బరాయుడు, రత్నయ్య, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలోకి మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - కావలి రూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 30వ తేదీన సమ్మె నోటీసు అందజేసిన ప్పటికీ అధికారుల నుండి ఎలాంటి పరిష్కారం లభించలేదని అందుకే ఏ క్షణంనుండైనా మున్సిపల్ కార్మికులు సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఎఐటియుసి అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లి అంకయ్య తెలిపారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4 నెలలుగా డైలీ వేజ్ కార్మికులకు జీతాలు రాలేదని, అప్కాస్‌లో ఉన్న వారికి ఈపిఎఫ్, ఈఎస్ఐ పెండింగ్‌లో ఉన్నాయని, కార్మికులకు ఇవ్వాల్సిన రక్షణ పరికరాలు ఇవ్వడం లేదని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, పట్టణ అధ్యక్షుడు ఆదినారాయణ, పట్టణ కార్యదర్శి తన్నీరు వెంకటేష్ పాల్గొన్నారు.

ఆరోగ్య దాతలకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కావలి : గంగపట్నం లిఖితకు పునర్జన్మ ప్రసాదించిన, మహోన్నతమైన దాతలకు అభినందనలు తెలిపే కార్యక్రమాన్ని సోమవారం రవి నర్సింగ్ హోమ్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ ఎం.రామస్వామీ, డాక్టర్ సతీష్, డాక్టర్ ఏ.ఉమాచంద్, డాకారపు రవిప్రకాష్, హరినారప రెడ్డి, జానకిరామ్, అజిత్ బాబు, టీమ్ సేవియర్స్ ప్రణీత్, వారి టీం, కళ్యాణి, షేక్ ఖాదర్ భాషా మహిళా సేవా సంస్థ ప్రతినిధులు,అమరా వేదగిరిగుప్త,తోట.వెంకటేశ్వర్లు, నేలటూరి శివప్రసాద్‌రెడ్డి, యమ్ వి యన్ ప్రసాద్ రావు, తదితరులు పాల్గొని లిఖితకు ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ ఇటీవల తన కుమార్తె కుమారి గంగపట్నం లిఖిత అనారోగ్యంతో చాలా క్లిష్ట పరిస్థితిలో ఉండటం కారణంగా నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో చేర్పించామన్నారు. అక్కడ కూడా పరిస్థితి విషమించడంతో వైద్యులు చెన్నయ్ అపోలో హాస్పిటల్‌కు లిఖితను తీసుకొని వెళ్లమని చెప్పినట్లు తెలిపారు. ఈ విపత్కర పరిస్థితిలో, మానసికంగా, ఆర్థికంగా ఎన్నో సమస్యలతో బాధపడుతున్న సమయంలో రవి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ పి.శివప్రసాద్, డాక్టర్ అల్లం.శ్రీనివాసులు ధైర్యాన్నిచ్చి, చెన్నై అపోలో హాస్పిటల్‌కు తీసుకెళ్లామన్నారు. ఎంపి బీద మస్తాన్ రావు స్వయంగా చెన్నయ్ అపోలో హాస్పిటల్‌కి వచ్చి తన బిడ్డను చూసి, అక్కడ ఉన్న వైద్యులతో మాట్లాడి తమకు మనో ధైర్యాన్ని కల్పించారని తెలిపారు. అలాగే ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఎప్పటికప్పుడు చెన్నయ్ అపోలో ఆస్పత్రి వైద్యులకు ఫోన్ చేసి వైద్యం బాగా చేసి లిఖిత కాపాడాలని తెలియజేసి మానవత్వం చాటుకున్నారని తెలిపారు. డాక్టర్ రవికుమార్, డాక్టర్ నళినిపద్మ, డాక్టర్ పి శివప్రసాద్, చెన్నయ్ డాక్టర్స్‌తో ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితి తెలుకోవడం, ఆర్థిక స్థితి గురించి, ఒక కమిటీని ఏర్పాటు చేసి, ప్రతిరోజు తనతో చర్చిస్తూ ఆర్థికంగా, మానసికంగా ఎంతో బలాన్ని చేకూర్చాలని తెలిపారు. ఆత్మీయులందరికీ వందనాలు తెలియజేస్తున్నామన్నారు.

ప్రశంసా పత్రాలు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి : మహిళలు తమ స్వయం శక్తితో అభివృద్ధి చెందాలని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్‌తో టైలరింగ్ బ్యూటీషియన్ ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించి కాకర్ల ట్రస్ట్ అధినేత, నియోజకవర్గం టిడిపి నాయకులు కాకర్ల సురేష్ ప్రశంసా పత్రాలు అందజేశారు. సోమవారం వింజమూరు మండల కేంద్రం లోని చైతన్య టెక్నో స్కూల్ సమీపంలో ఈ శిక్షణ తరగతులను పూర్తి చేసుకున్న మహిళలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటిగా మహిళలకు పెద్దపీట వేశారని, మెట్ట ప్రాంతంలో అభివృద్ధికి తనవంతుగా ఈ వృత్తి విద్యాకోర్సులు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మన్నెం మధురెడ్డి, గొట్టి రోశయ్య నాయుడు, మేదరమెట్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి నీరు విడుదల

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో మంగళవారం నుండి మున్సిపల్ కొళాయిల ద్వారా నీటిని సరఫరా చేయనున్నామని మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ప్రకటనలో తెలిపారు. ఇటీవల సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ వద్ద పైప్‌లైన్ రిపేరు అయితే దానిని మరమ్మతులు చేయించామన్నారు. ఇకపై నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.

సిపిఎం నేతలకు వినతినిస్తున్న నాయకులు

చేతివృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-నెల్లూరు

చేతి వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు, వృత్తిదారుల రాష్ట్ర సమన్వయ కమిటీ కన్వీనర్ మన్నూరు భాస్కరయ్యలకు ఆసంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. సమస్యలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వృత్తి సంఘాల నాయకులు కోరారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్, ఎపి రజక వృతిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు నేరేళ్ల శ్రీనివాసులు, కార్యదర్శి రేకులగుంట అంకయ్య, కోశాధికారి పందేటి సురేంద్ర, జిల్లా నాయకులు, నేరేళ్ల రమణయ్య, ఓడూరు వెంకటక్రిష్టయ్య, పొట్టేపాళెం సుధాకర్, రాపటి శ్రీనివాసులు, నేరేళ్ల వెంకటరమణయ్య పాల్గొన్నారు.

కావలి రైతులకు సాగునీరు అందించండి

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించి పంటలను రక్షించాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్నా డెల్టా ఆయకట్టు పరిధిలోని అల్లూరు, దగదర్తి, బోగోలు, కావలి మండలాల్లో వరి నారులు పోసుకోవడానికి సాగునీటి సౌకర్యం లేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. కావున కావలి నియోజకవర్గానికి ఐ.ఎ.బి. త్వరగా వర్తింపజేయాలని, లేనిపక్షంలో నారుమళ్లకు సాగునీరు అందించి నియోజకవర్గ రైతులను ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా డిఆర్ (దగదర్తి - రాచర్లపాడు) చానల్ పనుల్లో జరుగుతున్న అవినీతిని వివరించారు. గతంలో రైతులు సాగునీటికి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బీద రవిచంద్ర జైకా వారిని తీసుకొని పర్యటించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా 2018వ సంవత్సరంలో రూ.30 కోట్ల పనులకు మంజూరు చేయించామన్నారు. ఇప్పుడు ఉన్న అధికారులే ప్రతిపాదనలు చేసి టెండర్లు పిలిపించారని తెలిపారు. పనులు 0 కి.మీ నుండి 6.8 కి.మీ వరకు జరగాల్సిన అవసరం ఉండగా ఇక్కడ మాత్రం పనులు జరగకుండా కింది భాగంలో అవసరంలేని చోట పనులు చేపడుతూ కోట్లకు కోట్లు నిధులు కాజేస్తున్నారని తెలియజేశారు. అవసరం లేని చోట నామమాత్రంగా పనులు చేపట్టి, అవసరం ఉండి ప్రతిపాదించిన చోట మాత్రం ఎటువంటి పనులు చేపట్టకుండా రైతులను అన్యాయం చేస్తున్నారన్నారన్నారు. గతంలో సెంట్రల్ డివిజన్ పరిధిలో ఉన్న ఈ కాలువ పనులు ప్రస్తుతం కావలిలోని నెల్లూరు నార్త్ డివిజన్‌కు మార్చాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఈ పనుల్లో జరిగిన అవినీతి అక్రమాలను విచారణ జరిపి, రైతులకు న్యాయం జరిగేలా శాశ్వత పరిష్కార పనులు చేపట్టే విధంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా జాయింట్ కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి మలేపాటి సుబ్బానాయుడుతోపాటు అల్లూరు టిడిపి ముఖ్య నాయకులు బీద గిరిధర్, ముఖ్య నాయకులు నెల్లూరు నిరంజన్ రెడ్డి, రేబాల శంకర్ రెడ్డి, చెముకుల చంగయ్య, ఆట తిరుమల, నీలపరెడ్డి హరీష్ రెడ్డి, విడవలూరు దశరథరామిరెడ్డి, కంద రమణయ్య, తోట శ్రీహరి, అంబటి రాజేంద్ర, పెనుమల్లి శ్రీనివాసుల రెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు, చాగంటి రామకృష్ణారెడ్డి, పచ్చబొట్ల చిన్న, రైతులు అధిక సంఖ్యలో ఉన్నారు.

జెసితో మాట్లాడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు

ప్రజాసంకల్ప యాత్ర చారిత్రాత్మకం

ప్రజాశక్తి-మర్రిపాడు

కేక్ కట్ చేస్తున్న విక్రమ్‌రెడ్డి

ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిర్వహించిన ప్రజా సంకల్ప పాదయాత్ర చారిత్రాత్మకమని, పాదయాత్ర పూర్తయి ఆరు సంవత్సరాలు పూర్తయినా ఇంకా ప్రజల గుండెల్లో అలాగే నిలిచిపోయిందని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లిలో ఆయన నివాసంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్ఛాపురం నుంచి ఇడుపులపాయ వరకు నిర్వహించిన ప్రజాసంకల్ప పాదయాత్ర పూర్తయి ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరీ సమస్యలు తెలుసుకోవాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరిని స్వయంగా కలవాలని సంకల్పించి ముఖ్యమంత్రి 341 రోజుల పాటు 3648 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రాష్ట్ర ప్రజలందరూ నమ్మి ఆయనను ముఖ్యమంత్రిని చేసుకున్నారని, అధికారంలోకి వచ్చాక నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని తెలిపారు. తండ్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మాదిరిగా పేదవాడి గుండెల్లో బతకాలన్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశయమే ప్రజల సంక్షేమానికి దారి చూపిస్తుందన్నారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రిగా కోట్లాది రూపాయలను ప్రజలకు నేరుగా అందజేసి వారిని ఆర్థికంగా ఆదుకున్నారని తెలిపారు. పేదలందరినీ ఏకం చేసే వేదికగా సామాజిక సాధికార యాత్ర జరుగుతుందని, ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీలకు వైసిపి ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తూ సాగుతున్న ఈ యాత్ర త్వరలోనే ఆత్మకూరు నియోజకవర్గానికి చేరుకుంటుందన్నారు. నియోజకవర్గ ప్రజలు సామాజిక సాధికార బస్సు యాత్రల్లో వేలాదిగా పాల్గొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పాలన కొనసాగేలా చేసుకుందామన్నారు. కార్యక్రమంలో వైసిపిమండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర ఆరేళ్ళ పూర్తి చేసుకున్న సందర్భంలో మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక ట్యాంక్ బండ్ సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం సీనియర్ నాయకులు గానుగపెంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. ప్రతి పేదవాడికి నేరుగా ప్రభుత్వ పథకాలు ఎటువంటి అవినీతి లేకుండా ప్రతి ఇంటికి అందుతున్నాయన్నారు. పేదల ఎజెండాయే ప్రభుత్వ సంక్షేమ సంక్షేమంగా అహర్నిశలు పాటుపడుతూ సాగుతున్న బిసి ఎస్‌సి ఎస్‌టి మైనారిటీల అభివృద్ధికి పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. పొత్తులతో వస్తున్న జనసేన - టిడిపిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. కార్యక్రమానికి శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, దాసరిపల్లి సర్పంచ్ గౌస్ మొహిద్దిన్, ఎంపిటిసి సుభహాన్ దస్తగిరి అహ్మద్, అక్కి భాస్కర్ రెడ్డి, లక్కినేని అశోక్ కుమార్, గోగుల వెంగల్ రెడ్డి, ఎపి ఎంఆర్‌పిఎస్ నాయకులు ప్రసాద్, గురవయ్య, సచివాలయ కన్వీనర్ బాషా, నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు సోమవారం ముగిశాయి. అండర్-14, -17, -19 విభాగాలలో నిర్వహించిన ఈ పోటీలలో విజేతలకు జ్ఞాపికలతో పాటు రూ.70 వేల నగదు ప్రోత్సాహకం, ద్వితీయ స్థానంలో జ్ఞాపికతో పాటు రూ.30వేల నగదు ప్రోత్సాహకాలను ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అందజేశారు. సోమవారం సెమీఫైనల్, ఫైనల్స్ మూడో స్థానం కోసం పోటీలు నిర్వహించారు. అండర్ -14 విభాగంలో విజేతగా శ్రీకాకుళం బాలికలు నిలిచారు. అండర్ -17 విజేతగా గుంటూరు బాలికలు ఈ విభాగంలో విజేతలుగా నిలిచారు. అండర్ -19 విభాగం విజేతగా విశాఖపట్నం బాలికల జట్టు అండర్ 19 విజేతగా నిలిచింది. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అనంతలక్ష్మి, పీడీలు తిరుపతయ్య, శ్రీరేష్, సురేష్, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, MADDALI VENKATA RAMADEVI (Old Name-Before Marriage), resident of D.No. 4-2-122/A, Flat No. 307,Swarna Heights,A Block, Puttaveedhi,Usmansahebpet, Nellore-524002,SPSR Nellore Dt. (A.P) do hereby change my name as **KOLLURU RAMADEVI** (New Name-After Marriage) W/o KOLLURU SUDHAKARA RAO for all future purposes.

మొక్కుబడిగా జగనన్నకు చెబుదాం..

- పలు శాఖల అధికారులు గైర్హాజరు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపిడిఒ చేవూరి శ్రీదేవి అధ్యక్షతన సోమవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం మొక్కుబడిగా సాగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొనాల్సి ఉండగా, కొందరు అధికారులు మాత్రమే హాజరయ్యారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రతిశాఖ సిబ్బంది పాల్గొనాలని ఎంపిడిఒ పలుమార్లు ఘాటుగా హెచ్చరించినా కొందరు అధికారుల్లో ఏమాత్రం మార్పు లేకపోవడంతో అధికారులు సరిగా హాజరు కావడం లేదులే అన్న ఉద్దేశంతో బాధితులు కూడా అంతంత మాత్రంగానే హాజరవుతున్నారు. కొందరు అధికారుల అలసత్వంతో అందరికీ చెడ్డ పేరు వస్తుందని పలువురు అధికారులు మదన పడుతున్నారు. మండల అభివృద్ధి అధికారి సమస్య వినడం ఆలస్యం పరిష్కరించడానికి పరుగులు పెడుతున్న కొందరు కిందిస్థాయి ఉద్యోగులు మాత్రం పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఏదేమైనా ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మంగా నిర్వహించే ఇటువంటి కార్యక్రమంలో అధికారులు పాల్గొనక పోవడం శోచనీయమని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

దళిత పంచాయతీలకు కృషి చేయండి

- ఎఐఎం రాష్ట్ర అధ్యక్షులు పివి సునీల్ కుమార్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : దళితవాడ ప్రత్యేక పంచాయతీ సాధన లక్ష్యంగా, సామాజిక సమానత్వం ఆర్థిక స్వావలంభన సాధించాలని ఎఐఎం వ్యవస్థాపకులు పివి సునీల్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఒంగోలు పట్టణంలోని అంబేద్కర్ ఇండియన్ మిషన్ రాష్ట్ర సమీక్ష సమావేశం ఒంగోలు నోవాస్‌లో నిర్వహించారు. రాష్ట్ర బాధ్యులు చింతల రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ హాజరయ్యారు. కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ దళితవాడ పంచాయతీ సాధన ఐక్యమత్యంతోనే సాధ్యమవుతుందని, విద్యకు అధిక ప్రాధాన్యత తల్లిదండ్రులు ఇచ్చి పిల్లలను చదివించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కమిటీని అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పట్టెడ మురళి, అధ్యక్షులు ఆళహరి శివ, ప్రధాన కార్యదర్శి జోగుంట బాబు, నంద ఓబులేసు, టి కృష్ణ, జ్యోతి శ్రీనివాసులు, డి.గోపాల్, తదితరులున్నారు.

Before The VI Addl. Motor Accidents Claims Tribunal : Nellore

M.V.O.P.No. 355 / 2022

1. Nimmala Venkatadri and another - Claimants

Vs

1. Shaik Saleem and another - Respondents

Notice to 1st Respondent

Shaik Saleem, S/o Masthan, Owner cum Driver of the Auto bearing No.AP-39-TZ-3891, R/o 28/378/A, Surya Narayana Puram, Mypadu Road, Nellore City.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే28-11-2023దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వేనాటి చంద్రశేఖర రెడ్డి, బి.ఎ., బి.ఎల్., క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The I Addl. Motor Accidents Claims Tribunal : Nellore

M.V.O.P.No. 613 / 2022

Syed Gouse Basha - Claimant

Vs

1. Shaik Fayaz and 2 others - Respondents

Notice

R1. Shaik Fayaz, S/o **Khasim Saheb,** Driver Ambedkar Nagar, Iskapalem Panchayath, Buchireddypalem Mandal, SPSR Nellore District. A.P-524305.

R2. Gottipati Venkata Ravindra Babu, S/o **Krishnaiah Naidu,** R/o Lakshmipuram Kandriga, Siddanakonduru, Kanigiri Mandalam, SPSR Nellore District-524225.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే15-11-2023దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

షేక్.యూసఫ్, బి.కాం., బి.ఎల్.,
షేక్.షమీర్, ఎం.బి.ఎ., ఎల్.ఎల్.బి.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

Before The District Consumer Disputes Reddressal Commission : Nellore

I.A.No. 108 / 2022

C.C.No. 15 / 2021

1. Penaka Manjula and 2 others - Petitioners / Complainants

Vs

1. Subha Gas Agency, Rep., by its Proprietor, Buchireddypalem.
2. Hindustan Petroleum Corporation Limited, Rep., by its Regional Manager, Tadepalli, Guntur.
3. Hindustan Petroleum Corporation Limited, Rep., by its Managing Director, Mumbai.
4. Kunamreddy Saradha
5. Hindustan Petroleum Corporation Limited, Rep., by its Chief Regional Manager, Anantapur.
6. M/s. Sree Balaji HP Gas Agencies, Rep., by its Proprietor, Buchireddypalem
- Respondents / Opposite Parties & Proposed Opposite Party

Notice to 6th Respondent

M/s. Sree Balaji HP Gas Agencies, Rep., by its **Proprietor,** Vavveru, Buchireddypalem, SPSR Nellore District.

పై నెంబరున Petitioners / Complainants పై కేసులో మిమ్మల్ని ప్రపోజ్డ్ పార్టీగా (6th Respondent) గా చేర్చమని కోరుతూ పై తెలిపిన ఫోరంలో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే15-11-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన ఫోరంలో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Varigonda Rameshu, B.Com., B.L., Advocate for the Petitioners/Complainants, Nellore.

In the Court of the Principal Junior Civil Judge : Gudur

O.S.No. 371 / 2021

Vallepu Padma - Plaintiff

Vs

Madduri Chandra Sekhar -Defendant

Notice to Defendant

Madduri Chandra Sekhar, S/o Late **Ramanaiah,** Bandaarumanyam Vari Veedhi, Kovur Village and Mandal, SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే30-11-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎ.వి.రాఘవరెడ్డి, బి.ఎ.ఎల్., బి.ఎల్., వాది తరపు న్యాయవాది, గూడూరు
సెల్: **94404 21733**

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మండలంలోని చింతోపు పంచాయతీలో టిడిపికి తెలుగు తమ్ముళ్లు షాక్ ఇచ్చారు. ఆంజనేయ పురం గ్రామానికి చెందిన వందమందికి పైగా టిడిపి కుటుంబాలు వైసిపిలో చరాయి. వైసిపి మం డల కన్వీనర్ ఉప్పల శంకర య్య గౌడ్, సర్పంచ్ లేబూరు మల్లిఖార్జున, యువజ న నాయకులు లేబూరు బాలా ర్జున్ ఆధ్వర్యంలో వారంతా వైసిపిలో చేరారు. సోమవా రం వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి టిడిపి శ్రేణులకు వైసీపీ కండువా వేసి పార్టీలోకి సాధారంగా ఆహ్వా నించారు. మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం లో దాదాపుగా టిడిపి ఖాళీ అయిందన్నారు. వైసిపి నాయ కులు జగన్నాటి వీర రాఘవయ్య, వి. సుధాకర్, వై. కొండయ్య, మల్లి, లేబూరు మ హేష్ పాల్గొన్నారు.

సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి -సైదాపురం: మండల కేంద్రమైన సైదాపురంలో పలు వీధులలో సిమెంట్ రోడ్ల పనులు ప్రారంబ ్మయ్యాయి. వైసిపి వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి చొరవతో సైదాపురం పంచాయితీ పరిధిలోని రాపూరు క్రాస్ రోడ్డు వద్దనున్న ఎస్‌టి కాలనీ, గ్రామంలోని, ప్రధాన వీధులు, పముఖ పుణ్యక్షేత్రమైన సిద్ధేశ్వరస్వామి వారి దేవస్థానం వద్ద నుంచి కొంత దూరం వరకు సిసి రోడ్ల నిర్మాణం జరుగుతోంది. రూ. 17 లక్షలతో సైదాపురం పంచాయతిలో మంజూరైన ఈ సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభ మయ్యాయి. పంచాయితీ రాజ్ ఎఇ వీరమణి మాట్లాడుతూ సైదాపురం పంచాయతీలోని సచివాలయం పరిధిలో 17 లక్షల ఖర్చుతో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. సిసి రోడ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లు అనుసరిం చాల్సిన మార్గదర్శకాలను ఆయన సూచిం చారు. నాసిరకంగా నిర్మిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

పట్టాలు మంజూరు వద్దని వినతి

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని వేంపాడు పంచాయతీలో పోరంబోకు భూమి సర్వే నెంబర్ 327లో వ్యవసాయ భూములకు పట్టాలు మంజూరు చేయవద్దని సోమవారం వ్యవసాయ భూములకు పట్టాలు మంజూరు చేయవద్దని సోమవారం పలువురు గ్రామస్తులు తహశీల్దార్ ఎన్. మల్లికార్జునకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 327 సర్వే నెంబర్లో సుమారు 700 ఎకరాలు విస్తీర్ణం ఉందన్నారు. అందులో వంకలు, వాగులు, గుట్టలు, చెక్ డ్యామ్‌లు కంప చెట్లు ఉన్నాయని వాటిపైనే తాము ఆధారపడి జీవిస్తున్నామన్నారు. ఆ భూములకు పట్టాలు మంజూరు చేయమని పలువురు గ్రామానికి చెందినవారు ఇతర గ్రామాలకు చెందినవారు అర్జీలు పెట్టుకున్నట్లు తెలిసిందన్నారు. మంజూరు చేస్తే మూగజీవులు మేతకు ఇబ్బంది పడతాయన్నారు. ఆ సర్వే నెంబర్ భూములకు పట్టాలు మంజూరు చేయకుండా కాపాడాలని విన్నవించుకున్నారు.

టిపి గూడూరులో అక్రమ లే అవుట్లు..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలో ఇటీవల అక్రమ లే అవుట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి.. వెంచర్లు వేసే క్రమంలో పంట కాలువలు సైతం కనుమరుగ వుతున్నాయి. మండలంలోని నరుకూరు నుంచి కోడూరు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు (స్టేట్ బ్యాంక్ పక్కన) సర్వే నంబర్ 7/1, 7/2, 8, 9/ఏ, 9/బి, 10ఎలలోని సుమారు 8.50 ఎకరాల్లో కౌస్తుభం ఎస్టేట్స్ డివైన్ సిటీ పేరుతో వెంచర్ వెలిసింది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిర్మించిన ఈవెంచర్‌లో ఇరిగేషన్ శాఖకు సంబంధించిన నీటి పారుదల కాలువ వెళ్తోంది. కాలువగా సుమారు 60 ఎకరాలకు సాగు నీరు అందేద ని రైతులు చెబుతున్నారు. అయితే ఎటువంటి అనుమతులు తీసుకోకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ పారుదల కాలువను పూడ్చి వే సినట్లు స్థానికులు చెబుతున్నారు. వైసిపి నేతల అండతోనే రియల్టర్లు దర్జాగా ఇరిగేషన్ కాలువను కబ్జా చేశారన్న ప్రచారం జరుగుతోంది. సంబంధిత శాఖ ఉన్నతధికారులు జోక్యం చేసుకొని అక్రమణ చెర నుంచి పారుదల కాలు వను విడిపిం చాలని రైతులు డిమాండ్ చేస్తు న్నారు.

అక్రమ లేఅవుట్ వేసిన దృశ్యం

అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

స్పందనలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి శాశ్వత పరిష్కార మార్గాలు చూపాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులకు సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమ వారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని ప్రజలనుంచి అర్జీలను స్వీకరించారు. అందుకున్న సమస్యలకు నిర్దిష్ట గడువులోపు పరిష్కారం అందిం చాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. రెవెన్యూ విభాగం -2, ఇంజినీరింగ్ -10, టౌన్ ప్లానింగ్ - 22, హెల్త్ విభాగం - 2 మొత్తం 36 ఫిర్యాదులను స్పందన వేదికలో ఆయన అందుకున్నారు. సమస్యలు పునరావతం కాకుండా నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. అనంతరం అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ పన్నుల వసూళ్లలో సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులకు, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలాగా అధికారులు పర్యవేక్షించాలన్నారు. శని, ఆదివారాలు నిర్వహించిన ఓటర్ స్పెషల్ క్యాంపెన్‌లో నెల్లూరు నగర నియోజక వర్గం 248 పోలింగ్ కేంద్రాల ద్వారా 6,7,8 ఫారంలు 1695 అందుకు న్నామని, వాటి ఆధారంగా ఓటరు జాబితాలో సవరణలు చేపడుతా మ న్నారు. కార్యక్రమంలో అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

కలెక్టర్‌కు పోలంరెడ్డి ధన్యవాదాలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

కోవూరు డెల్టా ప్రాంత రైతాంగంపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ హరినారాయనన్‌కు నియోజ కవర్గ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం మండలంలోని నరసాపురం గ్రామంలో రెండవరోజు ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు ప్రాంత డెల్టా రైతుల సమస్యలను గుర్తించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించామని, సాను కూలంగా స్పందించిన కలెక్టర్ 13వ తేదీ ఐఎబి మీటింగు పెడతామ న్నారన్నారు. పూర్తి డెల్టాప్రాంతమైన కోవూరు నియోజకవర్గం సోమశిల నుండి కనిగిరి రిజర్వాయర్‌కు వచ్చే నీటిపై ఆధారపడుతుందన్నారు. గతంలో అనేకసార్లు 19 టిఎంసిల నీళ్లు ఉన్న ప్పటికీ నీటి సక్రమమైన మేనేజ్‌మెంట్ ద్వారా పంటలు పండించిన సందర్భాలు ఉన్నాయన్నారు. కనిగిరి రిజర్వాయర్ గేట్లు సరిగా లేకపోవడం వల్ల ప్రతిరోజు 150 నుండి 200 క్యూసెక్కుల నీరు వృధాగా పోయి సముద్రంలో కలిసిపోతుం దన్నారు. స్థానిక ఎంఎల్ఎ నలపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి రైతులపై చిన్న చూపుందని తెలిపారు. ఇకనైనా రైతులు ఆవేదనను అర్థం చేసుకొని జరగబోయే ఐఎబి మీటింగ్‌లో పాల్గొని రైతుల సమస్యను వెంటనే పరిష్కరిం చాలన్నారు. 13,14 తేదీలలో ఐఎబి మీటింగ్ ఏర్పాటు చేయకపోతే 15వ తేదీ మళ్లీ కలెక్టర్ కార్యాలయాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులతో, టిడిపి కార్యకర్తలతో చుట్టుముడతామని హెచ్చ రిం చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి, కార్యనిర్వాహక కార్యదర్శి చెంచు కిషోర్ బాబు, సీనియర్ టిడిపి నాయకులు బట్టేపాటి సురేష్ నాయుడు, గంపల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పోలంరెడ్డి దినేష్‌రెడ్డి

అభివృద్ధిపై చర్చకు సిద్ధం..

ప్రజాశక్తి-దగదర్తి

అభివృద్ధి అడ్డుకోవడం కాదని అభివృద్ధిపై చర్చకు సిద్ధమని దగదర్తి ఎంపిపి తాళ్లూరు ప్రసాద్ నాయుడు టిడిపి నాయకులకు సవాల్ విసిరారు. మండల కేంద్రమైన దగదర్తి డిఆర్ ఛానల్ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్మిస్తున్న ఈ గోడలు గతంలో ఉన్న ఈ కాలువ రూపాయికలు అభివృద్ధికి నిదర్శనం కాదా అని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక రానున్న ఎన్నికలలో ఓట్లు పడవేమోనన్న భయంతో టిడిపి నాయకులు ఆడుతున్న డ్రామా లన్నారు. రూ.26కోట్ల అంచనా లతో జరుగుతున్న అభివృద్ధి పనులు రూ.20 కోట్లు అవినీతి జరిగిందని చెబుతుండడం హాస్యాస్పద మన్నారు. టిడిపి ప్రభుత్వం హయాంలో పూడికతీత పనుల పేరుతో లక్షకు పదివేలు కూడా పనులు చేయకనే బిల్లులు చేయించుకుని స్వాహ చేసిన ఘనత మీదేనన్నారు. తనపై ఎంఎల్ఎపై అవాకులు చవాకులు పేల్చితే తగిన గుణపాఠం చెబుతామ న్నారు. కార్యక్ర మంలో వైస్ ఎంపిపి వట్టికాళ్ల తిరుపతయ్య, ఇండ్ల వెంకట సుబ్బయ్య, గిరినాయుడు, ఆశేషయ్య, ల నాగేశ్వరావు, ఎ పాల్గొన్నారు.

డాక్టర్ ప్రతిమకు సన్మానం

ప్రజాశక్తి-సంగం

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ ప్రతిమకు హాస్పిటల్ సిబ్బంది సోమవారం సన్మాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. కౌన్సిలింగ్‌లో పీజీ సీటు రావడంతో పిహెచ్‌సి నుండి రిలీవ్ అవుతున్న డాక్టర్ ప్రతిమ దంపతులను శాలువా పూలమాలలతో వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హాస్పిట ల్‌లో డాక్టర్ ప్రతిమ చేసిన సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమ మాట్లాడుతూ హాస్పిటల్‌లో తనకు సహకరించిన సిబ్బందికి ప్రతేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా మరెంతో సేవలందించి హాస్పిటల్‌కు మంచిపేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: నగరంలో టిడిపి జెండా రెపరెపలాడించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసే నెల్లూరు నగరంలో టిడిపి జెండా రెపరెపలాడి ంచాలని మాజీ మంత్రి పొంగూరు నారాయణ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. నెల్లూరు నగరం గోమతి నగర్‌లోని నారాయణ క్యాంప్ కార్యాయలంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డివిజన్ల నాయకులు దిశా నిర్దేశం చేశారు.

మాట్లాడుతున్న నారాయణ

'ప్రజా సంకల్ప యాత్ర'కు ఆరేళ్లు

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర పేరుతో పాదయాత్ర ప్రారంభించి నవంబర్ 6 నాటికి ఆరేళ్లు అయిన సందర్భ ంగా మాగుంట లే అవుట్‌లోని వైసిపి జిల్లా కార్యాలయంలో సంబరాలు జరుపుకన్నారు. రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సమావేశంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంకల్ప పాదయాత్ర నేటితో ఆరేళ్లు పూర్తవుతుందన్నారు. ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర వైయస్సార్ సేవాదళ్ మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మొయిళ్ల గౌరీ, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు తలమంచి సురేంద్రబాబు ఉన్నారు.

మాట్లాడుతున్నమంత్రి కాకాణి

'ప్రజాసంకల్ప యాత్ర' సంబరాలు

ప్రజాశక్తి-దగదర్తి: ప్రజాసంకల్ప యాత్ర చేపట్టి సుమారు ఆరు సంవత్సరాలు పూర్తి కావడంతో సోమవారం దగదర్తిలోని ఎంపిపి తాళ్లూరు వెంకట కృష్ణ ప్రసాద్ ఇంట్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారం రాకముందు ప్రజా సంకల్ప యాత్రలో అన్ని నియోజక వర్గాలను తిరిగి ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిన ఏకైక నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో తిరు పతయ్య, ఇండ్ల వెంకటసుబ్బయ్య, ఆదిశేషయ్య, గిరినాయుడు, నాయకులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-విడవలూరు: మండలంలోని రామతీర్థం తీర ప్రాంతంలో ప్రభుత్వ భూములను అన్యక్రాంతం చేసిన ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని అల్లూరు మండలం ఇసుకపల్లి పాలెంకు చెందిన కొండూరు మాధవ్ అనే వ్యక్తి సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక కేంద్రమైన రామతీర్థంలో సర్వేనెంబర్ 1184లో 25 ఎకరాలు 910-3లో రిజర్వ్ అటవీశాఖ భూమి 40 ఎకరాలు అక్రమార్కుడు రొయ్యల గొంతులు వేసుకొని సాగు చేస్తూ లీజుకు ఇచ్చుకొని దర్జాగా అనుభవిస్తున్నాడని తెలిపారు. ఈ రొయ్యల గుంతలకు విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడం మోటార్లకు కనెక్షన్లు ఇవ్వడం జరిగింద న్నారు. విచారించి వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

వైసిపి నాయకులతో ఎంఎల్ఎ సమీక్ష

ప్రజాశక్తి-విడవలూరు: కోవూరు నియోజకవర్గ నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సోమవారం ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నెల్లూరులోని ఆయన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకు లందరూ పాల్గొన్నారు.

బొల్లినేని ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-కలిగిరి: టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ సోమవారం మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకటరామారావు మండలం లోని రుద్రయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి పాలన దుర్మార్గం ఉందని ప్రతిచోటా కక్షపూరితంగా వ్యవహరి స్తున్నారని, ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు.